తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELTEL/2016/68867
# తెలంగాణ శాసనసభ
TELANGANA SHASANA SABHA
తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 214 | ఎడిటర్ పాలగోని రాజేష్ | 19 ఆదివారం జనవరి 2025 | పేజీలు 8 వేల 4



## తెలంగాణలో ఎస్టీటీ డేటా సెంటర్
# భారీ పెట్టుబడి

### రూ.3,500 కోట్ల పెట్టుబడికి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం

హైదరాబాద్,జనవరి18
తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

### వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
### లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే
### బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

2

హైదరాబాద్,జనవరి18
కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని..



అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



### భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ
# రాజ్యాంగ విరుద్ధమే

### -పాట్నా సంవిధాన్ సురక్ష సమ్మేళన్ లో రాహుల్

పాట్నా,జనవరి18( :దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు

2



### 65 లక్షల మందికి
# ఆస్తిహక్కు కార్డులు

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ - ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జనవరి18
:ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పరిశుభ్రత జీవితంలో
# భాగం కావాలి

### -పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత
### -స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పవన్ కళ్యాణ్



2

గుంటూరు,జనవరి18(
: స్వచ్ఛత అన్నది జీవితంలో భాగం కావాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు.

### సింగపూర్‌లో
# బిజీగా సిఎం రేవంత్

### మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ
### తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ





2

## కూలీలెవరో గ్రామాల్లో
# నిర్ణయించాలి

- దేటా పేరుతో కోతలు విధించడం సరికాదు
- కోటిమంది వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలి
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

## పదేళ్లుగా గుర్తుకు రాని
# రైతులపై మొసలి కన్నీరు

### -బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



హైదరాబాద్,జనవరి18 :రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్మాణాత్మక సలహాలు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న బీఆర్ఎస్ చేయనివి, చేసినట్టు తమప్రభుత్వం ఏమి చేయనట్లు పదేపదే మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. –రైతు బంధు పేరుతో రైతాంగాన్ని దగా చేసిన బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న దొంగదీక్షలను తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్నపుడు గుర్తుకురాని రైతులపై ఈ రోజు బీఆర్ఎస్ నాయకులకు మొసలి కన్నీరు కారుస్తున్నారని తెలిపారు. ప్రతి పంట కాలంలో రైతుబంధు ఎప్పుడు మొదలు పెట్టి ఎప్పటి వరకు ఇచ్చారో గుర్తుచేసుకోవాలని సూచించారు.రైతుబంధు పేరు చెప్పి పంటల భీమా, వ్యవసాయ యాంత్రికరణ పథకాలకు తిలోదకాలు ఇచ్చింది బీఆర్ఎస్ నాయకులు కాదా ? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసంతో కుదేలైన ఆర్థిక పరిస్థితులను తాము క్రమంగా చక్కబెట్టుకుంటు రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటు, ఒక్కొక్క పథకాన్ని అమలుచేస్తున్నామని మంత్రి తుమ్మలు వెల్లడించారు. గ్రామీణ ప్రజలు రెండు పర్యాయలు ఎన్నికలలో బిఆర్ఎస్‌ని తిరస్కరించారని, ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడితే మంచిదని మంత్రి తుమ్మల హితవు పలికారు.

# కూలీలెవరో గ్రామాల్లో నిర్ణయించాలి

హైదరాబాద్,జనవరి18( ):
వ్యవసాయ కూలీలకు భరోసా ఇచ్చే విషయంలో ప్రభుత్వం కోతలు విధించడం దుర్మార్గమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కోటి మంది వ్యవసాయం కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారని.. ఇదేం న్యాయమని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది గ్రామాల్లో అని తెలిపారు. ఎవరు కూలీకి పోతున్నారో.. ఎవరు పోవట్లేదో గ్రామాల్లో అడగాలని.. అంతేగానీ కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలు అందరికీ ఏడాదికి 12వేలు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు గ్రామాల్లో ఉంటే.. గ్రామాల్లో దరఖాస్తులే తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 52లక్షల మంది కార్డులు, 1.4కోట్ల మంది కూలీలు ఉన్నారని తెలిపారు. 20 రోజులు పని చేసే వారికే అని నిబంధనలు పెట్టి, అర్హులను 25 లక్షలకు కుదించారని ఆరోపించారు. ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారని తెలిపారు. 94 శాతం మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎగ్గొట్టి, ఆరు శాతం మందికి ఇస్తామంటే.. అది ఎగ్గొట్టడమే కదా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు భరోసా ఇవ్వడానికి ఈజీఎస్ నిబంధన ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనే ఎక్కువ మంది కూలీలు ఉంటారని తెలిపారు. దళిత, గిరిజన, బీసీల నోళ్లు కొట్టడానికి చేతులు ఎట్లా వచ్చాయని మండిపడ్డారు. అప్పు కట్టాలని వేధిస్తే ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన రైతు బ్యాంకులోనే పురుగుల మందు తాగి చనిపోయిండని హరీశ్‌రావు తెలిపారు. రుణమాఫీ అయిపోతే ఈ రైతు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రశ్నించారు. ఈ రైతును చంపింది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. రుణమాఫీ అయిపోయిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. రుణమాఫీ విషయంలో రేవంత్ మోసం వల్లే రైతు చనిపోయాడని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ ఇలా అన్ని విషయాల్లో రైతులను రేవంత్ రెడ్డి తీవ్రంగా మోసం చేశాడని విమర్శించారు. ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల ఉసురు పోసుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు 10లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. సెంటు భూమి ఉన్నా కూడా కూలీలకు రైతు భరోసా ఇవ్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందని హరీశ్‌రావు అన్నారు. మీరిచ్చే భరోసా ద్వారా వారికి రూ.750 వస్తుంది.. దాని కోసం ఏటా ఇవ్వాల్సిన రూ.12వేలు ఎగ్గొడతామంటే ఎట్లా అని ప్రశ్నించారు. ఎకరం లోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలు కూడా వ్యవసాయ కూలీలే కదా.. వారికి భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కోటి మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పట్టణ కూలీలకు కూడా భరోసా అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షలు ముందే ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషన్్గ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

# భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే

. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన‘ సంవిధాన్ సురక్ష సమ్మేళన్ ‘ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ‘ బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. ‘ అని రాహుల్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్యం÷–ర విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

# తిరుమలలో వరుస దుర్ఘటనలపై కేంద్రం దృష్టి

## -క్షేత్రస్థాయి పరిశీలనకు హోంశాఖ సెక్రటరీ రాక

తిరుమల,జనవరి18
కొన్ని రోజులుగా తిరుమలలో జరుగుతున్న వరస ఘటనలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఈనెల 8న తిరుపతి తొక్కిసలాట,13న లడ్డూ కౌంటర్ అగ్నిప్రమాద ఘటనలపై టీటీడీ నుంచి కేంద్ర హోంశాఖ నివేదిక కోరింది. క్షేత్రస్థాయి పరిశీలనకు హోంశాఖ అడిషనల్ సెక్రటరీ సంజీవ్ కుమార్ జిందాల్ ని పంపుతున్నట్లు తెలిపింది. మరో రెండ్రోజుల్లో తిరుమలకు సంజీవ్ కుమార్ జిందాల్ రానున్నారు. అక్కడ పర్యటించి ప్రమాదాలకు గల కారణాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. టీటీడీ చరిత్రలో ఇలాంటి ఘటనలపై మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంది. దీంతో ఏం జరుగుతుందోనని టీటీడీ అధికారుల్లో కొంత ఆందోళన కనిపిస్తోంది. కాగా, ఈనెల 8న తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. లక్షల్లో భక్తులు రావడంతో టోకెన్లు ముందుగానే ఇవ్వాలని టీటీడీ నిర్ణయించింది. అయితే క్యూలైన్లలో ఒకేసారి భక్తులను వదిలిపెట్టడంతో పెద్దఎత్తున తొక్కిసలాట జరిగింది. దీంతో పెద్దఎత్తున ప్రాణ నష్టం జరిగింది. ఆరుగురు మృతిచెందగా.. పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులు, గాయపడిన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి పరామర్శించారు. బాధితులకు పరిహారం ప్రకటించారు. కాగా, ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

# ప్రతాప్ నగర్‌లో ప్రభుత్వ స్థలంలో సామాజిక భవనం

హైదరాబాద్,జనవరి18
: ప్రతాప్ నగర్‌లో ప్రభుత్వ స్థలంలో సామాజిక భవనం త్వరలో నిర్మిస్తామని మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. శనివారం ప్రతాప్‌నగర్ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా సామాజిక భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. త్వరలో రూ. 50 లక్షల నిధులతో ఈ భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. దానికి సంబంధించిన డిజైన్లను తయారు చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. స్థానికుల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన సమస్యలను తెలుసుకున్నారు. ప్రతాప్ నగర్‌లో నాలుగు గల్లీల్లో కొత్త రహదారులు అవసరమని వారికి స్థానికులు విన్నవించారు. అన్ని రకాల అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేస్తామన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ యాదవ్, కాలనీ అధ్యక్షులు బి. మల్లేశ్ యాదవ్, కాలనీ నాయకులు ఆనందకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆప్‌తో పొత్తు అవసరం లేదు

## -నా వ్యక్తిగత అభిప్రాయం ఇదే: మాకెన్

న్యూఢిల్లీ,జనవరి18 :
ఆమ్ ఆద్మీ పార్టీతో ఎలాంటి పొత్తు అవసరం లేదనేది తన వ్యక్తిగత అభిప్రాయమని కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత అవసరమైతే ఆప్‌కు కాంగ్రెస్ మద్దతిస్తుందా? అనే ప్రశ్నకు ఆయన స్పందించారు. 2013 ఎన్నికల్లో ఆప్‌కు మద్దతివ్వకూడదని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో అసలు కూటమే ఉండకూడదని నేను చెప్పాను. అది నా వ్యక్తిగత అభిప్రాయం. కానీ, పార్టీ అధిష్ఠానం పొత్తుకు మొగ్గు చూపింది‘ అని అజయ్ మాకెన్ తెలిపారు. దిల్లీలోని కోట్లా రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజ్రీవాల్‌ను ’జాతి వ్యతిరేకి’ అని తాను గతంలో చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. భాజపా సాయంతోనే దిల్లీలో ఆప్ బలోపేతమవుతోందని విమర్శించారు. ‘2013లో ఆప్‌కి కాంగ్రెస్ మద్దతివ్వడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ అదే పునరావృతమైంది. దిల్లీ ప్రజలు ఇబ్బంది పడితే.. భాజపాకి మేలు జరుగుతోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం‘ అని మాకెన్ తెలిపారు. కాంగ్రెస్‌ను బలహీనపరిస్తే..భాజపాను ఎదుర్కోవడం ఏ పార్టీకైనా అసాధ్యమన్నారు. భాజపాకి వ్యతిరేకంగా పోరాటం చేయడంలో ఆప్ విఫలమైందన్నారు. హరియాణా, దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఆప్, కాంగ్రెస్ తొలుత నిర్ణయించాయని, అయితే, కేజ్రీవాల్ జైలు నుంచి విడుదలైన తర్వాత మొత్తం 90 అసెంబ్లీ స్థానాల్లోనూ ఆప్ బరిలోకి దిగనున్నట్లు ప్రకటించారని మాకెన్ గుర్తు చేశారు. హరియాణా ఎన్నికల విషయంలోనూ అదే జరిగిందని, కూటమి ఏర్పాటు కోసం చివరిదాకా చర్చలు జరిగాయని తెలిపారు. దిల్లీలో ఎప్పుడు ఆప్ విజయం సాధించినా.. ప్రతిపక్ష స్థానంలో భాజపాయే ఉంటోందని మాకెన్ అన్నారు. ఆ తర్వాత ఎన్నికల్లో మొత్తం 7 లోక్‌సభ స్థానాల్లో భాజపా విజయం సాధించి.. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు. దీని వెనుక ఆప్ హస్తం లేదా?అని ప్రశ్నించారు.

# సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు

**సింగపూర్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో చర్చలు**

హైదరాబాద్,జనవరి18
):సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల మైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. ్గ÷మీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది. ÷ూష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. ÷–రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ్గ÷మీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు.

# సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

హైదరాబాద్,జనవరి18
ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷–దర్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. . కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబసభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పారిశుద్ధ్య వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కంపోస్ట్ యంత్రాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... పరిశుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారని అన్నారు. వెంటనే అద్భుతాలు ఆశించలేమని.. కానీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు.. అందరూ బాధ్యత తీసుకోవాలి. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్ష. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ.. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు‘ అని పవన్ అన్నారు.

# సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

హైదరాబాద్,జనవరి18
సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# అకస్మాత్తుగా చెత్తలారీలో మంటలు..దగ్ధం

మేడ్చల్ మల్కాజ్ గిరి,జనవరి18(
:మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో దమ్మాయి గూడలో చెత్త లారీ పూర్తిగా దగ్ధం అయ్యింది. డంపింగ్ యార్డుకు వెళ్తుండగా అహ్మద్ గూడ సాయిబాబా ఆలయం దగ్గరకు రాగానే లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చెత్త లారీలోనీ సెల్ఫ్ మోటార్ లో మంటలు రావడంతో డ్రైవర్ సతీష్ లారీని పక్కకు ఆపేశారు.మంటలు ఆర్పే ప్రయత్నం చేశాడు కానీ ఒక్కసారిగా మంటలు రావడంతో బయంతో డ్రైవర్ దూరం వెళ్లాడు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు,్గ÷ర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. ఈ ఘటనలో లారీ పూర్తిగా దగ్ధమయ్యింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ శాసనసభ


# ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం



దేవరకొండ, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 18
విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు, తెలుగు జాతి ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో దేవరకొండ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి వైభవాన్ని దేశం నలుమూలల చాటి చెప్పిన ఘనత నందమూరి తారక రామారావుదని, చిత్ర రంగానికి ఆయన ఎనలేని సేవ చేశారని అన్ని పాత్రలు పోషించి ప్రజల హృదయాలలో నిలిచిపోయారని అన్నారు. అనంతరం రాజకీయాలలో ప్రవేశించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, రాజకీయాలలో ఆయన చేసిన మార్పుల వల్ల ఈరోజు బడుగు బలహీన వర్గాలు నాయకత్వ పటిమను ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. ఆయన వేసిన బాటలోనే తర్వాత వచ్చిన ప్రభుత్వాలన్నీ ఆయన పథకాలను కొనసాగిస్తున్నాయని తెలిపారు.నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం లోకి వచ్చిన ఘనత ఆయనది అన్నారు. ముఖ్య మంత్రి అయన తరువాత రెండు రూపాలకు కిలో బియ్యం, పేద వాళ్ళ కు ఇండ్లు, వృద్దులకు పెన్షన్, పటేల్, పట్వారి వ్యవస్థ పై ఉక్కు పాదం మోపిన నాయకుడు. రైతులకు భూమి శిస్తూ నుండి విముక్తి కలిగించిన ఏకైక ముఖ్యమంత్రి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షుడు గార్లపాటి శ్రీనివాస్,చందంపేట మండల అధ్యక్షుడు చిలుకూరి బ్రహ్మచారి, పీ. ఏ.పల్లి మండల అధ్యక్షుడు సీతారాములు, టీఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్,దొడ్డి శ్రీను, కండే సత్యం,టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు జర్పుల జగన్, నీల సుమన్, బొడ దనయ్య, రాజశేఖర్,లాలు నాయక్,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 18
స్వర్గీయ నటసార్వభౌమ, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి. ఈసందర్భంగా ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్, ఎన్టీఆర్ వీరాభిమాని మొద్దు రాజేందర్ రెడ్డి.

# ఎంఆర్ఆర్ యువసేన మండల అధ్యక్షుడిగా మంతని శివ యాదవ్

## -నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం,శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 18
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల ఎంఆర్ఆర్ యువసేన మంచాల మండల అధ్యక్షుడిగా అస్మత్ పూర్ గ్రామానికి చెందిన మంతని శివ యాదవ్ నియామకం అయ్యారు శనివారం రోజున అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్ఆర్ యువసేన ప్రతినిధులు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సామజిక కార్యక్రమాల్లో కూడా ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఎంఆర్ఆర్ యువసేన నియోజకవర్గ ఇంఛార్జ్ గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి చీమల జంగయ్య యాదవ్ పాత్లోత్ శ్రీనివాస్ నాయక్ పెర్క మూర్తి ఏర్పుల రాజు ఓరుగంటి లింగం గౌడ్ బద్దుల ఐలయ్య మార సురేష్ యశమోని శేఖర్ బూరుగు ఐలేష్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి కసరమోని రాజేష్ యాదవ్ సొప్పరి దశరథ కిషన్ నాయక్ రావుల నాగరాజు పాండాల శ్రీనివాస్ పుట్ట తిరుమల్ నరేందర్ రెడ్డి మాదం ప్రభాకర్ జనార్దన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళ సాదకారతే ప్రభుత్వ లక్ష్యం

చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 18
మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా బలోపేతం కావటానికి మహిళా సాదకారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం మహిళలకు వివిధ రంగాలలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందని,దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. ఎన్ ఐ టి హెచ్ ఎం (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటీ హోటల్ మేనేజ్మెంట్) ఆద్వర్యంలో నిర్వహించిన శికణ శిభిరంలో శిక్షణ పొందిన మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అక్బరీ బేగం కు శనివారం రోజు శిక్షణ ధ్రువీకరణ పత్రం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాదితో ఆర్థికంగా బలోపేతం కావటానికి తమ ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా హోటల్ మేనేజ్మెంట్, కుట్టు మిషన్లు, కుట్లు అల్లికలు వంటి రంగాలలో శిక్షణ ఇప్పించడమే కాక ఆర్థిక సహకారం ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మనప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఎంఏ . సిరాజ్ ఖాన్, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచర్ల యాదగిరి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్, ఎండి రియాజ్ పాష, సలీం, ముషావర్, చెట్లపల్లి హరిప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పారశాలలో చదివిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలి

**టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు అజ్మత్ ఖాన్ మంచాల,**



శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 18
పదవతరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరూ మంచాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎమ్. డి. అజ్మత్ ఖాన్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బి.పి. సి, ఎమ్.పి.సి, సి.ఈ.సి, ఎమ్. ఎల్. టీ,ఇంగ్లీష్ ,తెలుగు మీడియం కోర్సులు ఉన్నాయని ఆయన అన్నారు. మంచాల ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ తిరుపతయ్య ఆధ్వర్యములో ప్రతి సంవత్సరం కళాశాలలో మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన అన్నారు.కళాశాల బాలికలకు స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయని, కళాశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వము నుండి ఉపకార వేతనాలను మంజూరు అవుతున్నాయని ఆయన తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన - క్యామ మల్లేష్



సంస్థాన్ నారాయణపురం 18 (శాసనసభ న్యూస్):
నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ తండ్రి నలపరాజు సహదేవ ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది. సర్వేల్ గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భువనగిరి పార్లిమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్. వారి తో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మర్రిగూడ :శాసన సభ :
మర్రిగూడ మండల పరిధిలోని యారగండ్ల పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తంజావూరు రాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ నివాసి పులిమామిడి నర్సిరెడ్డి మృతుడి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్,పుప్పాల యాదయ్య, బొమ్మిడి యాది రెడ్డి ,నిమ్మరాజు రమేష్,పుప్పాల చిన్న యాదయ్య, వల్లంల వెంకటేష్, బచ్చన గోని లింగం తదితరులు ఉన్నారు.



# ఎన్టీఆర్‌తో నా పెళ్లికి జనమే సాక్షి

## -కొందరు దుర్మార్గుఎలు 29 ఏళ్లుగా వేధిస్తున్నారు

## -ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి ఆవేదన



హైదరాబాద్,జనవరి18 లక్షలాది మంది ముందే దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనని పెళ్లి చేసుకొని భార్యగా ఇంటికి తీసుకొచ్చారని ఆయన సతీమణి లక్ష్మీ పార్వతి తెలిపారు. 29 ఏళ్లుగా దుర్మార్గులు తనని వేధిస్తున్నారని, ఇప్పటికీ తన జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు దుర్మార్గులు ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ ఆనందం కోసం, ఆరోగ్యం కోసం సేవ చేశానని, చివరికి కొందరి కుతంత్రాల వల్ల ఆయన తనని వదిలేసి వెళ్ళిపోయారన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ 29 వర్ధంతి సందర్భంగా ఎన్‌టిఆర్ ఘాట్ వద్ద లక్ష్మీ పార్వతి నివాళుల్పరించారు. అనంతరం ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్‌టిఆర్ దూరం కావడంతో 29 ఏళ్లుగా మనోవేదనపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి వారు సోషల్ మీడియాలో తన ఫోన్ నంబర్ పెట్టడంతో రోజుకు 1000 మంది ఫోన్ కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అనుకున్నా అనుకోకున్న మీ అత్తగారినేనని, ఇలాంటి అవమానం జరుగుతుంటే బాబు చూస్తూ ఉంటారా? అని ప్రశ్నించారు. తన దగ్గర డబ్బులు ఉన్నాలేకున్న ఎవరినీ చేయిచాచి అడగలేదని, ఎన్‌టిఆర్ గౌరవం కాపాడేలా బ్రతుకుతున్నానని, తన మీద కక్ష ఎందుకు అని అడిగారు.

# తులేకలాన్‌లో పశు వైద్య శిబిరం



ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 18
ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో పశు వైద్య, గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40 పశువులకు గర్భకోశ వ్యాదులకు చికిత్స 30 పశువులకు సాదరణ వ్యాదులకు చికిత్స, 60 పశు వులకు నట్టల నివారణ మందులు, 105 పశువులకు లాంపిస్కిన్ టీకాలు వేశామని తెలిపారు. రైతులకు పశువులు ఈనిన 4 నెలల లోపు ఎదకు రావడానికి యజమాన్య పద్ధతుల గూర్చి వివరించనైనది. పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు అల్ట్రా సౌండ్ యంత్రం ద్వార చేయడం వల్లన కలిగే ప్రయోజనాల గురించి వివరించనైనది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వసంత, వెలిమినేడు పశువైద్యాధికారి డాక్టర్ వై. అనందరెడ్డి, గోపాల మిత్రులు జగన్, శంకర్, సురేందర్, సతీష్ పాల్గొన్నారు. వెట్ కేర్, మెక్రోల్యాబ్, నేచురల్ రిమిడీస్ కంపని ప్రతినిధులు ఉచితంగా రైతులకు మందులు సహకరం చేశారు.



# అక్రమ డిప్యూటేషన్లలో అత్యుత్సాహం చూపిస్తున్న డి ఈ ఓ

**-చేల్లం పాండురంగారావు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్**



చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 18
ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిన విషయం తెలిసినదే. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ప్రాథమిక పాఠశాలలో 25 నుండి 30 మందికి ఒక టీచర్ ఉండాలి జిల్లా పరిషత్ పాఠశాలలో 40 మందికి ఒక టీచర్ ఉండాలి అయినా ఉపాధ్యాయులు ఎక్కువగానే ఉన్నా రాజకీయ నాయకుల అండదండతో డిఇఓ పూర్తి సహకారంతో సపోర్టుతో ఉపాధ్యాయులు డిప్యూటేషన్ల పేరుతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఉన్నప్పటికీ ఇతర పాఠశాలలకు వారికి రవాణా సౌకర్యార్థం అనుకూలమైన ప్రదేశాలకు డిప్యూటేషన్ గా వెళ్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల జీవితాలతో కొంతమంది ఉపాధ్యాయులు చెలగాటమాడుతున్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో సరియైన విద్యా విధానాన్ని అమలు చేస్తూ అన్ని మౌలిక వసతులపైన పరిశీలన చేస్తూ నాణ్యమైన విద్య విద్యార్థులకు అందే విధంగా కృషి చేయవలసిన డిఇఓ ఎలాంటి ఆర్డర్ లేకుండా నోటి మాటతో ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్డర్ లేకున్నా తన నోటి మాటతో డిప్యూటషన్ లను ఇస్తూ విద్యార్థుల జీవితాలలో చీకటిని నింపుతున్నాడని చెల్లం పాండురంగారావు ఆరోపించారు. విద్యాభివృద్ధి కుంటుబాటుకు దోహదపడుతున్న డీఈవో పైన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని, డీఈఓ నిర్వాకంపై అనేక పత్రికలలో పలు రకాలుగా ఆర్టికల్ రూపంలో వార్తలు వస్తున్న పై అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడంలో ఆంతర్యం అర్థం కాకుండా ఉన్నది కాబట్టి విద్యార్థుల భవిష్యత్ బాగుండాలంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం జరగాలంటే చింతపల్లి మండలంలో జరిగిన అక్రమ డిప్యూటేషన్లను తక్షణమే రద్దు చేస్తూ అక్రమ డిప్యూటేషన్లకు అన్ని తానై వ్యవహరిస్తున్న డీఈఓపై తక్షణమే చర్యలు తీసుకోకుంటే విద్యార్థులతో కలిసి తీవ్రస్థాయిలో ఆందోళన నిర్వహించాల్సి వస్తుందని చెల్లం పాండురంగారావు అన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

-సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 18 : సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. శనివారం ఇబ్రహీంపట్నం సిపిఎం కార్యాలయం లో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో 2025 జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూల నుండి ప్రజల అధిక సంఖ్యలో హాజరు అవుతారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆరు గ్యారెంటీల్ హామీ ఇచ్చిన స్వేచ్ఛ, స్వాతంత్రం, ప్రజాస్వామ్యం అమలులో బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఈ మహాసభలలో రైతులు, మహిళలు, కార్మికులు, విద్యార్థి, యువజనులు సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు. రాష్ట్ర సమగ్రాబివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ బీవీ



రాఘవులు, విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. రంగారెడ్డి జిల్లా నుండి కూడా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి బుగ్గరాములు, మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఏల్లేష్, ముసిలయ్య, చెన్నమోని శంకర్, మండల విజయ్, జంగిలి ప్రభుదాసు, బోడ యాదగిరి, ఎర్పుల వీరేష్, చెన్నామోని రాఘవేందర్, సయ్యద్ రజాక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



చండూర్ జనవరి 18 (శాసనసభ న్యూస్):
శనివారం రోజు నల్లగొండ జిల్లా చండూర్ మండల కేంద్రం, చామలపల్లి గ్రామంలో నల్లగొండ జిల్లా సగర సంఘం, ఆయా గ్రామాల సగర సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్ళేట్ల చిన్న మారయ్య సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ సగర, కోశాధికారి కొలుగూరి ప్రవీణ్ సగర, చామలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నేర్లకంటి శంకరయ్య సగర, చండూర్ పట్టణ అధ్యక్షులు గంట వెంకటేష్ సగర, సీనియర్ నాయకులు కల్లేట్ల పెద్ద మారయ్య సగర, కొలుగూరి రమేష్ సగర, గొల్లూరి వెంకటేష్ సగర, నేర్లకంటి ఆంజనేయులు సగర, కల్లేట్ల బిక్షమయ్య సగర, రాసాల ఆంజనేయులు సగర, రాసాల రాములు సగర, నేర్లకంటి ముత్తయ్య సగర, నేర్లకంటి యాలాద్రి, రాసాల జంగయ్య సగర, నేర్లకంటి వెంకటేష్ సగర, నేర్లకంటి శంకర్ సగర, నరేష్ సగర, గొల్లూరి శ్రీను సగర, శేఖర్ సగర, కల్లేట్ల ఆంజనేయులు, రాసాల శ్రీను, రాసాల రవి, సగర బంధువులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# అంగన్వాడి సెంటర్లలో మొబైల్ అంగన్వాడీల ప్రవేశాన్ని ఒప్పుకునేది లేదు

-అంగన్వాడి టీచర్స్, హెల్పార్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి కవిత.

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 18
శేర్లింగంపల్లి ప్రాజెక్టులో అంగన్వాడి సెంటర్లలో మొబైల్ అంగన్వాడీలను అదనంగా ప్రవేశపెడుతున్నారని ఈ విధానాన్ని ఒప్పుకోమని అంగన్వాడి టీచర్స్, హెల్పార్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కార్యదర్శి జి కవిత చెప్పారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పార్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలోఈరోజు డి డబ్ల్యు ఓ సంధ్యారాణికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శేర్లింగంపల్లి ప్రాజెక్టులో అంగన్వాడి సెంటర్లలో మొబైల్ అంగన్వాడీలను అదనంగా ప్రవేశపెడుతున్నారనీ అన్నారు. మొబైల్ అంగన్వాడీలను ప్రవేశ పెట్టడం వలన అంగన్వాడీలకు అదనమైన పని భారం అలానే అదనమైన వేతనం కూడా ఉండదనీ అన్నారు. అంగన్వాడీ లకు ఇప్పటికే కుల గణన, బి ఎల్ వో డ్యూటీలు , ఓషన్ ట్రాకర్ పోషణ్ అభియాన్ బాలింతలకు తల్లులకు పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలకు పోషణను అందించే పనులు అనేకం చేస్తున్నారని తెలిపారు. ఇన్ని పనులు చేస్తున్న ప్రభుత్వం వారికి ఇస్తున్న వేతనం 13500 మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఇచ్చిన ఫోన్లు నెట్ సౌకర్యాలు ఉండక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే అంగనవాడి రంగంలో అనేక సమస్యల మధ్య పనిచేస్తా ఉన్నారు. అంగన్వాడి టీచర్లకు ఇప్పటికీ అనేక అనారోగ్యాలతో




బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు .తెలంగాణ రాష్ట్రంలో ఫిక్స్ వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇలాంటి ఏవి లేకుండా పనిచేస్తున్నారనీ చెప్పారు. మొబైల్ అంగన్వాడీ వాళ్ళ పనివారం తప్ప మరొకటి ఉండదు అందుకే మొబైల్ అంగన్వాడీలని రద్దుచేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, అంగన్వాడీ టీచర్స్ పవిత్ర, జ్యోతి, సరస్వతి, యశోద, కవిత, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగల నియామకం లో అవకతవకలు,ఆరోపణలు

చండూర్ జనవరి 18 (శాసనసభ న్యూస్):
లక్షల్లో రూపాయలు చేతులు మారినట్లు అనుమానాలు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక మెడికల్ ఆఫీసర్ అలాగ్ ఒక డేటా మేనేజర్ పోస్టుల్లో అవినీతి జరిగింది అని పలు ఆరోపణలు. మెరిట్ లిస్టులో ఊహకందని విధంగా ఒక్కరికే అధిక మార్కులు. ఆ మార్కుల వెనుక కుట్రలు దాగిఉన్నాయని పరీక్షల్లో పాల్గొన్న వారి ఆరోపణలు. మెడికల్ ఆఫీసర్ ఉద్యోగానికి జీతం72 వేలు, డేటా మేనేజర్ ఉద్యోగానికి జీతం 21 వేలు ఇది కాంట్రక్టు ఉద్యోగం. అధికారులు కుమ్మక్కై అసలు రావాల్సిన వారికి కాకుండా వేరే వాళ్లకు కట్టబెట్టారని అభ్యర్థుల ఆగ్రహం. కలెక్టర్ ఈ విషయంపై జోక్యం తీసుకునేనా...

# దేవరకొండ ఖిల్లా పార్క్ ప్రారంభం

-దేవరకొండ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.

-దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్.

దేవరకొండ, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 18 దేవరకొండ పట్టణ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఖిల్లా పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఖిల్లా పార్క్ ను అధికారులు, ప్రజా ప్రతినిధులు,పట్టణ కౌన్సిలర్లతో ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ పట్టణ ప్రాంత ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడం కోసం ఖిల్లా పార్క్ ను ప్రారంభించుకున్నామన్నారు. విశాలమైన స్థలంలో పర్యాటకులు సేదతీరేలా పార్క్ నిర్మాణం చేపటమన్నారు. వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లల కోసం ఆట సామగ్రి, అందమైన పూల మొక్కలు, చెట్లకు నీరు అందించేందుకు డ్రిప్ ఇరిగేషన్ విధానం ఏర్పాటు చేశారు. పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అలాగే పట్టణ వాసులకు యోగా నిర్వహించేందుకు ఈ పార్క్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మర్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ రహత్ అలీ, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,పట్టణ కౌన్సలర్లు శ్రీమతి పొన్నబోయిన భూదేవి సైదులు,శ్రీ మహ్మద్ రయిస్,శ్రీమతి నేతాళ్ళ భాగ్యలక్ష్మి, ముడావత్ జయ ప్రకాష్ నారాయణ, శ్రీమతి తస్కిన్ సుల్తానా,గాజుల మురళి,శ్రీమతి కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, ఆర్డీవో రమణారెడ్డి, కమీషనర్ సుదర్శన్, ఇంజనీరింగ్ ఈ ఈ సత్యనారాయణ, డి ఈ మనోహర్, ఏఈ రాజు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# చండూరు, గట్టుపల్ మండల ప్రజలకు మరొక ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం

చండూర్ జనవరి 18 (శాసనసభ న్యూస్):
ఆదివారం మునుగోడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరానికి అనుకున్న దాని కంటే ఎక్కువ పేషెంట్లు వస్తున్న నేపథ్యంలో ప్రతి పేషెంట్ కు నాణ్యమైన కంటి వైద్య చికిత్స అందించడం కోసం ప్రతి మండలానికి ఒక వైద్య శిబిరం పెట్టాలని ఎమ్మెల్యే నిర్ణయించారు. ఆదివారం మునుగోడు మండల ప్రజలకు మాత్రమే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నాము. చండూరు, గట్టుప్పల్ మండల ప్రజలకు మరొక ఆదివారం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని నిర్ణయించడం జరిగింది.

# బాలికపై అత్యాచారం పాల్పడిన నిందితుడుని కఠినంగా శిక్షించాలి

-: ఓరుగంటి యాదయ్య..




తుర్కయంజాల్ శాసన సభ :
తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ఒయో హెూటల్ లో బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడుని, హెూటల్ యజమాని పై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఓరుగంటి యాదయ్య, జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు పి.విజయలు డిమాండ్ చేశారు.. ఈ మేరకు శని వారం ఘటన జరిగిన హెూటల్ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఇలాంటి ఓయో హెూటళ్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒయో హెూటల్ ను శాశ్వతంగా సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. శివ కుమార్,సుందరమ్మ, నీలా, పద్మ,ప్రసాద్, భాస్కర్, పల్లపు శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు

-యువత దేహదారుఢ్యం పైన దృష్టి పెట్టాలి

- యువత ప్రతిరోజు ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకోవాలి

-గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలి

- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి






సంస్థాన్ నారాయణపురం 18 (శాసనసభ న్యూస్): సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో సంస్థాన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ 2025 (సీజన్ 4) క్రికెట్ క్రీడా పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్ తిలకించి గెలిచిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యువతకు ఫిట్నెస్ చాలా ముఖ్యమని దానికోసం ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. వ్యాయామం వల్ల లంగ్స్ కెపాసిటీ పెరుగుతుందని, క్రీడల వల్ల శారీరక దారిద్యంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలని దానికోసం కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత మేము తీసుకుంటామని తెలిపారు. గెలిచిన పుట్టపాక క్రీడాకారులకు, రుణారపు గమనించిన పోలీస్ క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు.




# పసుల రామ్మూర్తి, జూపాక సుధీర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

-ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు మూలి మహేష్, మస్కు యాదగిరి, మస్కు శ్రీనివాస్ డిమాండ్

-యాచారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు -మందకృష్ణ పై చేసిన వాక్యాలను మేధావులందరూ ఖండించాలి

-మందకృష్ణకు అండగా ఉంటాం -జేపీసీ ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య




యాచారం శాసనసభ న్యూస్ ( జనవరి 18):.

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్ ను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలిమహేష్, మస్కు యాదగిరి, మస్కు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పై చేసిన వాక్యాలపై యాచారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో రామ్మూర్తి ,సుధీర్ పై ఎస్సై మధుకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మందకృష్ణ మాదిగ ను కొట్టి చంపాలని, దేశ బహిష్కర చేయాలని మాట్లాడటం తెలుగు రాష్ట్రాల్లో వివాదాస్పదంగా మారింది. సుమారు 30 సంవత్సరాల నుండి 58 ఉపకులాలకు ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధంగా జరగాలని మందకృష్ణ మాదిగ అనేక పోరాటాల నిర్వహించి, ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైనదని, సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది, దేశంలో మేధావులందరూ, కమిషన్ లు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా చెప్పడం, మాల మహానాడు రాష్ట్ర నాయకులు జీర్ణించుకోలేక మందకృష్ణ మాదిగను రాజ్యాంగానికి వ్యతిరేకంగా వాక్యాలు చేయడం చాలా దుర్మార్గమని నేతలు మండిపడ్డారు. మాల మానాడు నాయకులపై మాదిగ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉప కులాల నాయకులు ప్రతి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేయడం దుమారం రేపింది. ఇప్పటికైనా మాల మహానాడు రాష్ట్ర నేతలు రాజ్యాంగబద్ధంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల మందకృష్ణ మాదిగ ఏదైనా దాడి జరిగిన, మీడియాలో మాట్లాడిన మాదిగ ఉపకులాలందరూ అండగా ఉంటామని హెచ్చరించారు. చివరికి మాల మానాడు నేతలు దేశద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేపీసీ మండల ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు బోడ అబ్బయ్య, చింతుల్ల సాయిలు, తొట్ట యాదయ్య, చెక్క సతీష్, మస్కు మహేష్, మస్కు బలవంత్, కొంద్రు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర సాధనే లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

- నెల్లిమర్ల:

స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు.మండలంలోని రామతీర్థం గ్రామం , నగర పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ , నెల్లిమర్ల టీడీపీ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా నగర పంచాయతీ పరిధిలో మానవహారంగా ఏర్పడి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అధికారులు స్థానిక నాయకులతో కలిసి చీపుర్లతో రోడ్లను శుభ్రం చేశారు. నగర పంచాయతీ వీధుల్లో ర్యాలీగా వెళ్లి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేశారు. ప్రతి నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.పరిసరాలను శుభ్రం చేసుకోవడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు. మంచి ఆరోగ్యం, పరిశుభ్రమైన నీరు మనకు అందాలని అన్నారు. మన ఇళ్లు, పరిసరాలు, రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా ఉండాలన్న గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రేపటి తరం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నది దీని వెనుక ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ ఈ కార్యక్రమంలో విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవి శేఖర్ , మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ , మున్సిపల్ చైర్ పర్సన్ సరోజినీ , పార్లమెంట్ కార్యదర్శి లంక అప్పలనాయుడు , క్లస్టర్ ఇంచార్జ్ అట్టాడ శ్రీధర్ , మున్సిపల్ కమిషనర్ కె.అప్పలరాజు ,నగర పంచాయతీ సిబ్బంది , తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు





# ఫార్మాసిటీ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

-కవుల సరస్వతి -నానక్ నగర్ లో రైతులతో సమావేశం

-ఫార్మా రైతులకు, ఫార్మా పోలీసులకు మధ్య వాగ్వాదం

-రైతుల సమావేశాన్ని అడ్డుకోవడానికి హక్కు పోలీసులకు లేదు

-ఆర్టికల్ 19 ప్రకారమే శాంతియుతంగా సమావేశం



యాచారం శాసనసభ న్యూస్ (జనవరి 18):. యాచారం మండలంలో ఫార్మాసిటీ రద్దు చేసే వరకు పోరాటమాగదని ఫార్మా వ్యతిరేక పోరాట సమితి సమన్వయ కర్త కవుల సరస్వతి అన్నారు. శనివారం మండల పరిధిలో నానక్ నగర్ లో ఫార్మా రైతులతో శాంతియుతంగా సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు చేస్తే ఎలాంటి సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. కానీ రైతుల సమావేశాన్ని గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నం చేశారు. కవుల సరస్వతికి, సీఐ కృష్ణంరాజుకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. చట్టపరంగా, కోర్టు అనుమతి ప్రకారంగా రైతులు ఆర్టికల్ 19 ప్రకారం శాంతియుత సమావేశాలు, దన్నాలు చేసుకోవచ్చని యాచారం సీఐ ముందే చదివి వినిపించింది. పోలీసులు ప్రజలకు సహకరించాలని, ప్రభుత్వానికి కాదని రైతులు తేల్చి చెప్పారు. నాలుగు గ్రామాల ప్రజల మనోభావాలను అర్థం చేసుకోవాలని పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. అక్కడ స్థానిక కాంగ్రెస్ నాయకులు కూడా ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నట్టు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కానీ ఫార్మా రైతుల మీద కక్షపూరితంగా, విషం, పోసినట్టుగా ఉందని వారు ప్రభుత్వం పై మండిపడ్డారు. ఫార్మా రద్దయ్యే వరకు ఈ పోరాటం ఆగదని రైతులు ప్రజలందరూ శపథం చేశారు. ఈ కార్యక్రమంలో సామా నిరంజన్, గణేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా కలెక్టరేట్‌లో పరిశుభ్రత కార్యక్రమాలు

- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చుదిద్దడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ అంబేద్కర్




విజయనగరం:

స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా కలెక్టరేట్ లో శనివారం పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చుదిద్దడానికి కృషి చేస్తామని కలెక్టరేట్ ఆవరణ లో నున్న అన్ని శాఖల అధికారులు సిబ్బంది తో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్ పరిధిలోని కార్యాలయాలను ఆయా శాఖల అధికారులు సిబ్బంది చీపుర్లు పట్టి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీని వాసమూర్తి, ఆర్.డి.ఓ కీర్తి, సి.పి.ఓ బాలాజీ, డ్వామా పిడి శారదా దేవి, డి.ఈ.ఓ మాణిక్యం నాయుడు, డి.ఎస్.ఓ మధుసూదన్ రావు, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు తారకరామారావు, జమదగ్ని, సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, ఎక్సయిజ్, ఉద్యాన, వ్యవసాయ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి, తారకరామ తీర్థ ప్రాజెక్ట్ ఎస్.ఇ. గా స్వర్ణ కుమార్

- విజయనగరం:

సర్దార్ గౌతులచ్చన్న తోటపల్లి ప్రాజెక్ట్ పర్యవేక్షక ఇంజనీర్ గా కె వి ఎన్ స్వర్ణ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. తారక రామ తీర్థసాగరం ప్రాజెక్టు కు కూడా ఆయన ఎస్.ఇ.గా వ్యవహరిస్తారు. ఇప్పటి వరకు ఆయన శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు ఎస్ ఇ గా చేశారు. ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. బొబ్బిలి సర్కిల్ జల వనరుల శాఖ ఎస్ ఇ గా ఆర్. అప్పారావు నియమితులయ్యారు.

# స్వచ్ఛ ఆంధ్ర సాధనే లక్ష్యం

- కొప్పెర్ల సర్పంచ్ సంకాబత్తుల సత్తిబాబు

పూసపాటిరేగ:

ప్రజారోగ్యమే స్వచ్ఛ ఆంధ్ర ప్రధాన అజెండా అని కొప్పెర్ల సర్పంచ్ సంకాబత్తుల సత్తిబాబు అన్నారు.మండలంలోని కొప్పెర్ల గ్రామ పంచాయతీలో అధికారులతో కలిసి సర్పంచ్ సత్తిబాబు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యురాలు లోకం నాగమాధవి ఆశయం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అని అన్నారు.ఆ ఆశయ సాధన కల సాకారం అయ్యేలా అధికారులు ప్రజాప్రతినిధులు అంతా కలిసి కృషి చేయాలని కోరారు .ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిసరాలను శుభ్రం చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలు మేరకు కొప్పెర్ల గ్రామ పంచాయితీలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఇదే రకంగా ప్రతి మూడో శనివారం నిర్వహించాలని కోరారు.